# పవిత్ర ప్రేమ

శ్రీమతి సూరత్తు నాగమణెమ్మగారు

చీకటిపడుతోంది. గోదావరి గట్లనొరసి పారుతోంది.

ఆమెరుపులు ఆఉరుములుతిరిగి ఆకొండలోయల్లో ప్రతిఫలించి ప్రతిధ్వనిస్తున్నాయి.

వానతుంపరకొంచముగా పడుతోంది. ఒకపల్లెవాడు తనపడవని ఒడ్డుకు జేరేసి ప్రక్కనే ఉన్నతనగుడిశకు పోబోతున్నాడు.

ఉద్వేగపూరితాలైన హృదయాలతో, అలసిపోయిన శరీరాలతో, తడసిపోయిన దుస్తులతో యిరువురు—యువతీయువకులు—అక్కడకుచేరారు.

వాణ్ని అక్కడనే ఆపేసి తమప్రేమను పెద్దలు తిరస్కరించారనీ, అంచేత దొంగతనంగా పారిపోతున్నామనీ, వాళ్లు తరుముతున్నారనీ, అంచేత తమ్మవతలి ఒడ్డుచేర్చమనీ బ్రతిమలాడేరు.

వెనుకగుఱ్ఱపుగిట్టల శబ్దాలు వినవస్తున్నాయి.

ఒకమెరుపు మెరిసింది...ఆయువతి దీనముఖంలో ఉద్వేగం విస్పష్టంగా ప్రతిఫలిస్తోంది

అత డాటవికుడైనా, సహజంగా ప్రేమఅంటే ఏమిటో ఎరుగకపోయినా, ఆయువతీయువకుల ప్రేమకొరకై, వారిదీనాలాపాలకొరకై, సహజసుందరియైన ఆయువతికొరకై పడవకట్లిప్పేడు.

పడవనట్టేటిలోనికి పోయింది ..

ఇంతలోనే ఆఅమ్మాయి తండ్రి సపరివారంగా ఒడ్డుచేరేడు. గాలి హోరుమంటోంది. వర్షం ప్రబలమైంది.

ఇంకొక మెరుపు మెరిసింది. .

ఆక్రీనీడలో ఆఅమ్మాయి ప్రియుణ్ణి బిగ్గకౌగిలించుకొని సహాయంకొరకు ఒకచెయ్యిచాపి నిల్చోడంచూచేడు

తోడనే అతనికోపమంతా దుఃఖములోకి మారిపోయింది.

ఏడ్చాడు. . ..పిలిచేడు . లాభంలేకపోయింది ..

ఆమువ్వురితో ఆపడవ అచ్చటనే అదృశ్యమైపోయిాది. పడవఅవతలిగట్టు చేరనేలేదు.